NEBRASKA
Good Life. Great Mission.

# వైకల్యాలు కలిగిన పిల్లల కోసం అదనపు సంరక్షణ

## NFOCUS సర్వీస్ కోడ్‌లు

**వైకల్య సంబంధిత పిల్లల సంరక్షణ** 9704

**వైకల్య సంబంధిత ఇన్-హోమ్ పిల్లల సంరక్షణ** 2500

## సర్వీస్ నిర్వచనం

వైకల్యాలు కలిగిన పిల్లల కోసం అదనపు రక్షణ అనేది వైకల్యాలు కలిగిన వృద్ధులు, పెద్దవారు మరియు పిల్లల (AD) కోసం HCBS మాఫీపై పిల్లలకు అందించే పిల్లల సంరక్షణలో ఒక భాగం. ఇది వారి వైద్య మరియు వైకల్య-సంబంధిత అవసరాల కోసం. ఈ సర్వీస్‌లో తల్లిదండ్రులు/సంరక్షకులు వారి సొంత ఇళ్లలో సాధారణంగా అందించే పిల్లల సంరక్షణ ఖర్చు కాకుండా, సంరక్షణ కోసం అదనంగా అవసరమయ్యే భాగం చేర్చబడుతుంది.

పిల్లల సంరక్షణలో వైకల్యాలు లేదా ప్రత్యేక ఆరోగ్య పరిస్థితులు లేని పిల్లలకు సాధారణంగా అందించే సంరక్షణ మరియు పర్యవేక్షణకు మించి పాల్గొనేవారికి అదనపు సహాయం అవసరం ఉండాలి. నెబ్రాస్కాలో, నర్స్ ప్రాక్టీస్ చట్టం కారణంగా, తల్లిదండ్రులు/సంరక్షకులు వైద్య చికిత్స మరియు థెరపీలను అందించడంలో ప్రొవైడర్‌కు శిక్షణను ఇవ్వాలి.

వైకల్యం లేదా ప్రత్యేక ఆరోగ్య పరిస్థితి కారణంగా వైకల్యాలు ఉన్న పిల్లల కోసం అదనపు సంరక్షణలో అవసరమైన ప్రత్యేక సంరక్షణ ఉంటుంది. వీటి ఉదాహరణలలో, పోషణ కోసం ట్యూబ్ ఫీడింగ్‌ను సిద్ధం చేయడం మరియు అందించడం; పిల్లవాడు దగ్గడం లేదా మింగడం చేయలేకపోతే ప్రతి గంటకు పిల్లవాడి వాయునాళాల నుండి స్రావాలను తొలగించడానికి సక్షనింగ్ చేయడం; పిల్లవాడిని వీల్‌చెయిర్‌లో కూర్చోబెట్టడం, లేదా లేపడం; లేదా ఇలియోస్టమీ లేదా కొలోస్టమీ ఉపకరణాన్ని మార్చడం మరియు స్టోమా మరియు చుట్టుపక్కల ప్రాంతాన్ని ఇన్‌ఫెక్షన్-రహితంగా ఉంచడానికి అవసరమైన చర్మ సంరక్షణను పూర్తి చేయడం వంటివి ఉంటాయి, అయితే వీటికే పరిమితం కాదు.

## ప్రధాన నియమాలు

A. పిల్లలకు అదనపు సంరక్షణ ఆవశ్యకతను పాల్గొనేవారి మూల్యాంకనం సమయంలో గుర్తించాలి మరియు వ్యక్తి-కేంద్రీకృత ప్రణాళికలో చేర్చాలి (PCP).

B. వైకల్యాలు ఉన్న పిల్లల కోసం అదనపు సంరక్షణ పిల్లలకు పుట్టినప్పటి నుంచి 17 సంవత్సరాల వయస్సు వరకు వైద్యపరంగా అవసరమైన సంరక్షణను అందించడానికి రూపొందించబడింది.

C. ఇది సంరక్షకుని పర్యవేక్షణకు బదులుగా, సగటున రోజుకు 12 గంటల కంటే తక్కువ, వారానికి రెండు గంటల కంటే ఎక్కువ సమయం పాటు క్రమం తప్పకుండా అందించబడుతుంది.

D. పిల్లవాడి ఇంట్లో లేదా నెబ్రాస్కా ఆరోగ్యం మరియు మానవ సేవల విభాగం ఆమోదించిన లేదా లైసెన్స్ ఇవ్వబడిన చోట, ఆమోదించబడిన ప్రొవైడర్ ద్వారా సంరక్షణ అందించబడుతుంది.

E. సాధారణ పిల్లల సంరక్షణ మౌలిక ఖర్చు కంటే ఎక్కువ సర్వీస్ చెల్లింపు PCPకి అనుగుణంగా కవర్ చేయబడుతుంది.

F. సాధారణ సంరక్షకుడు అందుబాటులో లేనప్పుడు మాత్రమే సర్వీస్ లభిస్తుంది, మరియు అనేక మంది సంరక్షకులు ఉన్న సందర్భంలో, అందరూ ఒకేసారి అందుబాటులో ఉండకూడదు.

G. సంరక్షకుని అలభ్యత వారి పని, వొకేషనల్, లేదా విద్యాసంబంధ హాజరు గంటలకు సంబంధించి ఉండాలి.

H. ఉద్యోగం చేయడం, ఉద్యోగం కోసం వెతకడం, లేదా విద్యా తరగతులకు వ్యక్తిగతంగా హాజరు కావడం కోసం సాధారణ సంరక్షకుడికి సర్వీస్ ఆమోదించబడుతుంది.

   1. ఉద్యోగాన్ని అంగీకరించడం లేదా నిర్వహించడం:

      a. ఖర్చులు సాధారణ సంరక్షకుడు అందుకునే ఉద్యోగ వేతనాలు మరియు ప్రయోజనాలకు సమానంగా లేదా తక్కువగా ఉండాలి.

b. పని గంటలు, ఉద్యోగం షెడ్యూల్ ధృవీకరణ, మరియు ఆదాయ ధృవీకరణ అవసరం కావచ్చు.
c. పని చేసిన గంటల స్టేట్మెంట్ ఆధారంగా స్వీయ-ఉపాధి ధృవీకరించబడుతుంది.
d. చూపించే సగటు నెలసరి ఆదాయం, ప్రాజెక్ట్ చేసిన సగటు సర్వీస్ ఖర్చును అందుకోవాలి లేదా మించాలి. (వ్యాపార ఖర్చులు లేదా నష్టాలను కూడా ప్రతిబింబించే వార్షిక పన్ను రిటర్న్‌చే ధృవీకరించబడిన స్వీయ-ఉపాధి ఆదాయంతో సహా లేదా దానికే పరిమితం కాకుండా అనుకూల పరిస్థితులు ఉన్నప్పుడూ మినహాయింపును ఇవ్వవచ్చు.)
e. వేతనాల స్థానంలో అందుకునే వస్తువులు లేదా సర్వీసులు ఖర్చులతో పోల్చడానికి పరిగణించబడవు.

2. ఉద్యోగ అన్వేషణ:

a. ఉద్యోగాన్ని అన్వేషించడానికి సర్వీసును వారానికి 12 గంటలు అనుమతించవచ్చు.
b. ఉద్యోగ అన్వేషణలో చురుకుగా ఉన్నారని చూపే డాక్యుమెంటేషన్‌ను సంరక్షకుడు సబ్మిట్ చేయవలసిరావచ్చు.

3. విద్యాపరమైన కార్యాచరణలు:

a. రోజువారీ సంరక్షకుడు నమోదు చేసుకోవడానికి మరియు వ్యక్తిగతంగా హాజరు కావడానికి, సాధారణంగా షెడ్యూల్ చేసిన వొకేషనల్ లేదా విద్యాసంబంధ శిక్షణను పొందడానికి ఉపయోగించబడుతుంది:

i. హైస్కూల్ డిప్లొమా;
ii. హైస్కూల్‌కు సమానం; లేదా
iii. మొదటి అండర్‌గ్రాడ్యుయేట్ డిగ్రీ లేదా సర్టిఫికేట్.

(1) గ్రాడ్యుయేట్ డిగ్రీలు లేదా అంతకంటే ఎక్కువ కోసం కాదు.
(2) వృత్తిగత సర్టిఫికేట్ లేదా లైసెన్స్‌ను నిర్వహించడం కోసం తరగతులకు కాదు.

b. తరగతి షెడ్యూల్ పరిశీలించబడుతుంది.
c. చదువుకోవడానికి సమయాన్ని అందించడం కోసం సర్వీస్ అనుమతించబడదు.
d. ఆన్‌లైన్ తరగతులు వ్యక్తిగత హాజరుగా పరిగణించబడవు.

I. AD మాఫీ క్రింద స్కూల్ వ్యవస్థ బాధ్యత వహించవలసిన ఏ సర్వీసు అందించబడదు.

1. స్కూల్ డిస్ట్రిక్ట్‌లో నిర్దేశించిన సాధారణ హాజరు రోజులు మరియు గంటల కోసం వైకల్యాలు ఉన్న పిల్లలకు అదనపు సంరక్షణకు అనుమతి ఇవ్వబడదు.

a. పాల్గొనేవారు వైద్య కారణాల వలన ఇంటికి పరిమితం అయిన సందర్భంలో వ్యక్తిగత విద్యా ప్రణాళిక (IEP)లో పేర్కొన్న పాఠశాల హాజరు షెడ్యూల్, స్కూల్ డిస్ట్రిక్ట్ సాధారణ పని గంటలకు భిన్నంగా ఉంటే, మినహాయింపును అనుమతించవచ్చు.

J. AD మాఫీ సర్వీసులు, EPSDTతో సహా మెడిక్‌ఎయిడ్ స్టేట్ ప్రణాళిక కవర్ చేయని అదనపు సర్వీసులకు పరిమితం అవుతాయి, అయితే సంస్థలలో చేరడానికి నివారించే మాఫీ లక్ష్యానికి అనుగుణంగా ఉంటాయి.

## ప్రొవైడర్ ఆవశ్యకతలు

A. మాఫీ సర్వీసుల ప్రొవైడర్లు అందరూ:

1. మెడిక్‌ఎయిడ్ ప్రొవైడర్ అయ్యి ఉండాలి;
2. నెబ్రాస్కా అడ్మినిస్ట్రేటివ్ కోడ్ మరియు నెబ్రాస్కా స్టేట్ చట్టాలకు వర్తించే అన్నీ శీర్షికలకు అనుగుణంగా ఉండాలి;
3. మెడిక్‌ఎయిడ్ డివిజన్ మరియు దీర్ఘ-కాల సంరక్షణ సర్వీస్ ప్రొవైడర్ ఒప్పందంలో వివరించిన ప్రమాణాలకు కట్టుబడి ఉండాలి;
4. అభ్యర్థించినప్పుడు DHHS శిక్షణలను పూర్తి చేయాలి; మరియు
5. యూనివర్సల్ జాగ్రత్తలను తీసుకోవాలి.

B. వైకల్యాలు ఉన్న పిల్లలకు అదనపు పిల్లల సంరక్షణను అందించే ప్రొవైడర్లు, ప్రతి పిల్లవాడి వైద్య మరియు వ్యక్తిగత అవసరాల గురించి తగిన సమాచారాన్ని పొందాలి మరియు అన్నీ మార్పులను గమనించి సర్వీస్ కోఆర్డినేటర్‌కు రిపోర్ట్ చేయాలి.

C. DHHS ప్రజా ఆరోగ్య డివిజన్ లైసెన్స్ పొందిన లేదా ఆమోదించబడిన ఈ ఐదు పిల్లల సంరక్షణ విభాగాల ద్వారా సర్వీస్‌ను అందించవచ్చు:

1. వ్యక్తిగత ఇన్-హోమ్ పిల్లల సంరక్షణ ప్రొవైడర్;
2. లైసెన్స్ మినహాయింపు: గృహ సంరక్షణ;
3. ఏజెన్సీ లైసెన్స్డ్ పిల్లల సంరక్షణ కేంద్రం;
4. వ్యక్తిగత లైసెన్స్డ్ కుటుంబ పిల్లల సంరక్షణ హోమ్ I; మరియు
5. వ్యక్తిగత కుటుంబ పిల్లల సంరక్షణ హోమ్ II.

D. వైకల్యానికి సంబంధించిన పిల్లల సంరక్షణ పాల్గొనేవారి ఇంటి వెలుపల అందించబడుతుంది, అందువలన సంరక్షణ ప్రదేశాలు, ప్రొవైడర్-సొంత మరియు వారు నడిపే కేంద్రాల కోసం రూపొందించిన ఫైనల్ సెటింగ్స్ నియమాల ప్రమాణాలను అందుకోవాలి మరియు దానిని కనీసం వార్షికంగా డాక్యుమెంట్ చేయాలి.

E. వైకల్యానికి సంబంధించిన ఇన్-హోమ్ పిల్లల సంరక్షణ పాల్గొనేవారి ఇంటిలో అందించబడుతుంది మరియు ఆపరేషనల్ ఎలక్ట్రానిక్ విజిట్ వెరిఫికేషన్ (EVV) సిస్టమ్ ఆవశ్యకతను కలిగి ఉంటుంది, ఇది ప్రొవైడర్‌లు సర్వీస్ అపాయింట్మెంట్‌ల చెక్-ఇన్ మరియు అవుట్‌లను ఎలక్ట్రానిక్‌గా చేయడానికి వీలు కల్పిస్తుంది. ప్రొవైడర్‌లు ఫోన్, అప్లికేషన్, లేదా వేరే ఎలక్ట్రానిక్ పరికరం ద్వారా చెక్-ఇన్ చేయవచ్చు మరియు సందర్శన యొక్క ఖచ్చితమైన తేదీ, సమయం మరియు ప్రదేశాన్ని రికార్డ్ చేయవచ్చు.

F. వైకల్యాలు ఉన్న పిల్లల కోసం అదనపు పిల్లల సంరక్షణ ప్రొవైడర్‌లు అందరూ తప్పకుండా:

1. పాల్గొనేవారి ప్రత్యేకమైన శారీరక, వైద్య, లేదా వ్యక్తిగత సంరక్షణ అవసరాలను అందుకునేందుకు అవసరమైన నైపుణ్యాన్ని ప్రదర్శించాలి.
2. పాల్గొనేవారి వైద్య మరియు భద్రత పరిగణనలకు హోమ్/ఫెసిలిటీ అనుకూలంగా ఉందని నిర్ధారించాలి.
3. పాల్గొనేవారి ఆహార అవసరాలకు అనుగుణంగా తగిన సమయాలలో భోజనం మరియు తినుబండరాలను తయారు చేసి, అందించాలి.
4. రాష్ట్రం-నిర్దేశించిన EVV వ్యవస్థను నావిగేట్ చేయడానికి అవసరమైన సాంకేతికతకు ప్రాప్యత మరియు కంప్యూటర్ నైపుణ్యాలను కలిగి ఉండాలి.
5. లైసెన్స్డ్ ప్రొవైడర్‌లు (పిల్లల సంరక్షణ కేంద్రం, లైసెన్స్డ్ కుటుంబ పిల్లల సంరక్షణ హోమ్ I మరియు II) అన్నిటి కోసం పిల్లలు హాజరు అయిన అన్నీ సమయాలలో కనీసం ఒక CPR-శిక్షణ పొందిన వ్యక్తి ఉండేలా చూసుకోవాలి.
6. లైసెన్స్-మినహాయింపు పొందిన ప్రొవైడర్‌లు CPR శిక్షణను కలిగి ఉండవలసిన అవసరం లేదు, అయితే పాల్గొనేవారి అవసరాలను అందుకోవాలి మరియు పాల్గొనేవారి తల్లిదండ్రులు/సంరక్షకుడు పేర్కొన్న అంశాలలో శిక్షణను పొంది ఉండాలి. తల్లిదండ్రులు/సంరక్షకుడు పేర్కొన్నప్పుడు ఇందులో CPR శిక్షణ ఉంటుంది.

## రేట్లు

A. రేట్లు స్వతంత్ర ప్రొవైడర్ ప్రాతిపదికన, ప్రొవైడర్ మరియు రిసోర్స్ డెవలపర్ (RD) మధ్య చర్చల ప్రక్రియ ద్వారా నిర్ణయించబడతాయి.

B. ప్రొవైడర్ వార్షిక ఒప్పందం ముగిసే సమయంలో రేట్లు వార్షికంగా సమీక్షించబడతాయి.

C. పాల్గొనేవారి సంరక్షణ అవసరాలు పెరిగినప్పుడు ప్రొవైడర్‌లు తిరిగి చర్చలను అభ్యర్థించవచ్చు.

D. పాల్గొనేవారి సర్వీస్ అవసరాలు, ప్రొవైడర్ నైపుణ్య స్థాయి, మరియు భోగోళిక ప్రదేశాలను బట్టి రేటు గురించి చర్చించవచ్చు.

E. రేట్లు, ప్రొవైడర్ ప్రైవేట్ వ్యక్తుల నుండి వసూలు చేసే రేటు కంటే తక్కువగా సాధారణ మరియు కష్టమరీ రేట్ల ఆధారంగా నిర్ణయించబడతాయి.

F. పిల్లవాడి తల్లిదండ్రులు లేదా ప్రధాన సంరక్షకుడు, రోజూవారీ పిల్లల సంరక్షణ మౌలిక ఖర్చుకు బాధ్యత వహిస్తారు. ప్రొవైడర్ ఇల్లు లేదా కేంద్రంలో అందించే సంరక్షణ కోసం టైటిల్ 392లోని పిల్లల సంరక్షణ సబ్సిడీ ప్రోగ్రామ్ ప్రచురించిన ప్రొవైడర్ రేట్ల ద్వారా ఖర్చు నిర్ణయించబడుతుంది.

G. పిల్లల ఇంటిలో అందించే సంరక్షణ కోసం స్వతంత్ర ప్రొవైడర్‌కు లైసెన్స్-మినహాయింపు కుటుంబ పిల్లల సంరక్షణ హోమ్ రేట్ చార్ట్ వర్తిస్తుంది, మరియు ఏజెన్సీ ప్రొవైడర్‌లకు పిల్లల సంరక్షణ సెంటర్ చార్ట్ వర్తిస్తుంది.

H. రోజువారీ పిల్లల సంరక్షణ మౌలిక ఖర్చు పై సర్వీస్ ఖర్చును చెల్లించడానికి DHHS బాధ్యత వహిస్తుంది.

I. సర్వీసును అందించే సెట్టింగ్ పై ఆధారపడి, సర్వీస్ తరచుదనం గంటలు లేదా రోజుల ప్రతిపదికన ఉంటుంది.

1. ఇంటి లోపల అందించే సర్వీస్ గంటల ప్రాతిపదికన బిల్ చేయబడుతుంది.

2. పాల్గొనేవారి ఇంటి వెలుపల అందించే సర్వీసుకు గంటలు లేదా రోజుల ప్రాతిపదికన బిల్ చేయబడవచ్చు.

   a. ప్రైవేట్-పే కుటుంబాలకు ప్రొవైడర్ ఈ ఎంపికను అందించకపోతే తప్ప, పిల్లల ఇంటి వెలుపల అందించిన ఆరు లేదా అంతకంటే ఎక్కువ గంటల సర్విస్ కోసం రోజువారీ రేటును చెల్లించాలి.